
ఊర్వశి జంక్షన్ వద్ద సీఎం జగన్ బస్సు యాత్రకు పోటెత్తిన జనం


ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి


గోపాలపట్నం బంక్ జంక్షన్‌లో కేరళ వాయిద్య కళాకారులు


గోపాలపట్నం బంక్ జంక్షన్లో అధిక సంఖ్యలో హాజరైన జనం

ఉప్పొంగిన అభిమానం

జననినాదంతో విశాఖ దద్దరిల్లింది
మా ఆత్మీయుడొచ్చాడంటూ
అక్కాచెల్లెళ్లు తరలివచ్చారు
నా మనవడ్ని చూడాలని అవ్వాతాతలు
మండుటెండను సైతం లెక్కచేయలేదు
జగనన్నతో ఒక్క ఫొటో తీసుకోవాలని
యువతరం ఉత్సాహం చూపింది
అన్నివర్గాలూ సంక్షేమ సారథి
జగనన్నవైపే చూశాయి
వేలాది చేతులు ఆయన స్పర్శ కోసం
తహతహలాడాయి
ఆయన మాట కోసం చెవులూరేలా
ఎదురు చూశాయి
అదే చిరునవ్వుతో జగన్ చేయి ఊపాడు
అదే ఆప్యాయతతో
అందరి గుండె తట్టాడు
అదే మమకారంతో భరోసా ఇచ్చాడు
విశాఖ పశ్చిమం మురిసేలా
ఉత్సాహపరిచాడు
చల్లని వాతావరణంలో జగన్ మేమంతా
సిద్ధం బస్సుయాత్ర విజయవంతంగా
సాగింది.

- ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికిన జనం
- జనసంద్రమైన ఎన్ఏడీ కూడలి
- అభివాదం చేస్తూ ముందుకు సాగిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర


104 ఏరియాలో జగనన్న విజయానికి మేం సిద్ధమంటున్న మహిళాలోకం

గోపాలపట్నం: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'మేమంతా సిద్ధ' బస్సు యాత్ర దిగ్విజయంగా సాగుతోంది. ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారు. ఆదివారం పశ్చిమ నియోజకవర్గంలో జనసంద్రంగా మారింది. గోపాలపట్నం బంక్ జంక్షన్‌లో ఇసుకేస్తే రాలనంత జనం తరలివచ్చారు. మండుటెండ సైతం చిన్నబోయింది. జనప్రభంజనం ముందు ఆ సూర్యుడు కూడా చల్లబడిపోయాడు. మధ్యాహ్నం నుంచి వాతావరణంలో చల్లగా మారడంతో ప్రజలు రోడ్లకిరువైపులా బారులుతీరి జగనన్న రాక కోసం ఎదురు చూశారు. 91,92 వార్డుల నుంచి భారీగా జనం తరలివచ్చారు. గోపాలపట్నంలో మధ్యాహ్నం విశ్రాంతి తీసుకున్న అనంతరం సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బస్సు యాత్ర బయలుదేరింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు అభిమానులు బస్సును అనుసరించారు. జై జగనన్న అంటూ నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుగా సాగారు. గోపాలపట్నం, బాజీజంక్షన్, బుచ్చిరాజుపాలెం, ఎన్ఏడీ జంక్షన్, కరాసా మీదుగా బస్సుయాత్ర ఉత్సవంలా సాగింది.

మేమంతా సిద్ధమంటూ..

చాలా మంది యువతీయుకులు, మహిళలు మేమంతా సిద్ధమంటూ బస్సు యాత్రతో పాటు అడుగులు వేశారు. జగనన్నను అనుసరిస్తూ ముందుకు సాగారు. తీన్‌మార్, కేరళ వాయిద్యాలు, మరో వైపు దింసా నృత్యాలతో కళాకారులు ఉత్సాహ పరిచారు.

పారిశ్రామిక ప్రాంతం నుంచి..

మల్కాపురం: సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం ఎన్ఏడీ, గోపాలపట్నం ప్రాంతాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం బస్సుయాత్ర చేరుకోవడంతో అభిమానులు ఉత్సాహానికి అవధులు లేవు. జగనన్నకు భారీగా స్వాగతం పలికేందుకు పారిశ్రామిక ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు ద్విచక్ర వాహనాలు, ఆటోల ద్వారా తరలివెళ్లారు. 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ తన ద్విచక్ర వాహనానికి వైఎస్సార్‌సీపీ పార్టీ జెండాతో పాటు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి , ఆడారి ఆనంద్ చిత్రం పటంతో తరలివెళ్లారు. ఇదే వార్డు నుంచి పత్నిరావు, బిల్డర్ శ్రీను తదితరులు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాల ద్వారా తరలి వెళ్లారు.


ద్విచక్ర వాహనంపై జగన్,ఆడారి ఆనంద్‌కుమార్ ఫొటోలతో కార్పొరేటర్ పీవీ సురేష్


గోపాలపట్నంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. చిత్రంలో పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్

అలాగే బర్మాకాలనీ నుంచి పెద్ద ఎత్తున మహిళలు తరలి వెళ్లారు. 58వ వార్డు నుంచి కార్పొరేటర్ గులిగిందల లావణ్య,వార్డు పార్టీ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్‌రాజుల ఆధ్వర్యంలో , 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీయాదవ్, వార్డు పార్టీ అధ్యక్షుడు రేవళ్ల సత్యనారాయణల అధ్వర్యంలో, 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, వార్డు పార్టీ అధ్యక్షుడు ఆడారి హరిష్‌ల ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల ద్వారా తరలి వెళ్లారు. 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ, వార్డు పార్టీ అధ్యక్షుడు జీ.వి.ఎస్.ఎన్.రాజు(కేబుల్ వాసు)ల ఆధ్వర్యంలో కార్యకర్తలు,అభిమానులు ద్విచక్ర వాహనాల ద్వారా తరలివెళ్లారు.

తరలిన నేతలు

సింధియా : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుయాత్రకు ఘన స్వాగతం లభించింది. విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సూచనల మేరకు భారీ సంఖ్యలో వైఎస్సార్ సీపీ శ్రేణులు తరలివెళ్లారు. జీవీఎంసీ 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లారు. జీవీఎంసీ 62వ వార్డు నుంచి పలువురు నాయకులు, మహిళలు, అభిమానులు భారీగా బయలుదేరి వెళ్లారు. దీంతో 62వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు బల్ల లక్ష్మణరావు యాత్రకు వెళ్లే బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు, పలు గ్రామకమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 63వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లోని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, ఆడారి అభిమానులు, మహిళలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రకు తరలివెళ్లారు. వార్డు వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ పిలక రామ్మోహనరెడ్డి, వార్డు అధ్యక్షుడు సోమాధుల సురేష్‌లు ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

కంచరపాలెంలో జననీరాజనం

కంచరపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'మేము సిద్ధం బస్సుయాత్ర'కు కంచరపాలెం కూడలిలో జన నీరాజనం పలికారు. జగనన్న జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 56, 57 వార్డులకు చెందిన ప్రజలు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని చూసేందుకు భారీగా తరలి వచ్చారు. మర్రిపాలెం, కరాస, 104 ఏరియా, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఐటీఐ జంక్షన్, ఊర్వశికూడలి, కంచరపాలెం ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి వేచి ఉన్నారు. సీఎం బస్సు యాత్రలో కంచరపాలెం బీఆర్‌టీఎస్ నేతాజీ కూడలిలో సీఎం మాట్లాడుతారని భారీ జనం తరలిరావడంతో కూడలి కిక్కిరిసింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని చూసిన అభిమానులు, ప్రజలు కేరింతలతో రహదారులు దద్దరిల్లాయి. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ జగన్‌కు స్వాగతం పలికారు. ఆయా వార్డుల నుంచి భారీగా అభిమానులు, ప్రజలు తరలివెళ్లారు. కార్యక్రమంలో 57వ వార్డు కార్పొరేటర్ ముర్రు వాణీ, 56వ వార్డు అధ్యక్షుడు ఆడారి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ పల్లా ఎర్నికుమార్, కొణతాల వెంకట నర్సింగరావు, సర్వసిద్ధి సాయిలత తదితరులు పాల్గొన్నారు.


కంచరపాలెంలో జగనన్న కోసం చూస్తున్న 56వ వార్డు అభిమానులు, ప్రజలు


జగన్‌పై అభిమానంతో ఒంగోలు నుంచి వచ్చిన అభిమాని


మండుటెండను సైతం లెక్క చేయకుండా..



ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఒంటెలు


జగన్‌మోహన్‌రెడ్డి కాన్వాయ్ ముందు కోలాటం కళాకారులు


గోపాలపట్నంలో జనసందోహం


బైక్ ర్యాలీగా తరలివస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు


గోపాలపట్నంలో చేతులు ఊపి జగనన్నకు మద్దతు తెలుపుతున్న మహిళలు


జగనన్న కోసం హైవేలో బారులుదీరిన మహిళలు


ఎన్ఏడీ జంక్షన్‌లో జగన్ మామయ్యను తండ్రి భుజాలపై కూర్చుని చూసేందుకు ఎదురు చూస్తున్న బాలుడు


60వ వార్డు నుంచి ర్యాలీగా వెళుతున్న పత్నిరావు తదితరులు


గోపాలపట్నంలో థింసా నృత్యం చేస్తున్న మహిళలు


బస్సుయాత్రకు తరలివెళ్తున్న 40వ వార్డు కార్యకర్తలతో కార్పొరేటర్ నాగేశ్వరరావు


జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు కార్యకర్తలతో తరలివెళుతున్న 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు

చలివేంద్రం ఏర్పాటు

సింథియా : తమ కుటుంబంలో ఓ వ్యక్తిని కోల్పోయిన బాధను దిగమింగుకుంటూ, ఆమె పేరుమీద పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో స్వర్గీయ ఆకుల రాజ్యలక్ష్మి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె కుటుంబ సభ్యులు గాజువాక నుంచి సింథియా మీదుగా నగరానికి వెళ్లే ప్రయాణికులు సౌకర్యార్థం ఆదివారం మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అంతే కాకుండా ఆకలితో ఉన్న పేదలకు ఉదయం అల్పాహారాన్ని అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో ప్రయాణికులు, సింథియా మార్కెట్‌కు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో పేదలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.


ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న ఆకుల రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులు

ఆనంద్‌కుమార్‌కు రజకుల సంఘం మద్దతు

గోపాలపట్నం: జీవీఎంసీ 92వ వార్డు వెంకటాపురం శ్రీ పైడిమాంబ రజకుల సంఘం సభ్యులు ఆడారి ఆనంద్ కుమార్‌కు మద్దతు తెలిపారు. జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావును ఆయన ఇంటి వద్ద ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలకు, నియోజకవర్గంలో ఆడారి ఆనంద్ కుమార్ చేస్తున్న మంచి పనులు ఆకర్షితులై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా బెహరా భాస్కరరావు మాట్లాడుతూ ఆడారి ఆనంద్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మీని మంచి మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు వై.అప్పలరాజు, కార్యదర్శి సీహెచ్ గంగాధర్, సభ్యులు పైడిరాజు, కొండవలస కనకరాజు, ఎన్.లక్ష్మణరావు పాల్గొన్నారు.


బెహరా భాస్కరరావును కలిసిన వెంకటాపురం శ్రీ పైడిమాంబ రజక సంక్షేమ సఘం సభ్యులు

సర్వజన మనోరంజని వాహనంపై సింహాచలేశుడు

సింహాచలం: సింహగిరిపై నిర్వహిస్తున్న వరాహ లక్ష్మీనృసింహస్వామి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా మూడోవరోజు ఆదివారం స్వామివారికి సర్వజన మనోరంజని వాహనంపై తిరువీధి నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని వేణుగోపాల స్వామిగా అలంకరించి శ్రీదేవి, భూదేవిలను సర్వజన మనోరంజని పై అధిష్ఠంపజేసి సాయంత్రం సింహగిరి మాడ వీధుల్లో తిరువీధి నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. దేవస్థానం ఈవో ఎస్. శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు. కల్యాణోత్సవాల్లో భాగంగా నాలుగోరోజు సోమవారం సాయంత్రం సూర్యప్రభవాననంపై తిరువీధి నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జరిగిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.


సర్వజన మనోరంజని వాహనంపై అప్పన్న

ఇది కోడ్ ఉల్లంఘన కాదా...?

గోపాలపట్నం: అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సర్వేలైన్ టీమ్ నిత్యం పరిశీలిస్తున్నా ఈ శిలాఫలకాలు వారి దృష్టితో పడలేదా...? అని ప్రశ్నిస్తున్నారు. 89వ వార్డు సంతోషనగర్‌లో పలు శిలాఫలకాలు ముసుగులు వేశారు. అయితే శిలాఫలకాలపై చంద్రబాబు నాయుడు, గణబాబు చిత్రపటాలు విడిచిపెట్టి మిగిలిన వాటిని మూసివేయడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విధంగా పలు చోట్ల శిలాఫలకాలపై ముసుగులు అసంపూర్తిగా వేశారని చెబుతున్నారు. దీనిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


సంతోష్‌నగర్‌లో శిలాఫలాకాలపై చంద్రబాబు, గణబాబు చిత్రాలు